క్లుప్తంగా

నేడు పునీత ఫ్రాన్సీస్ శౌరివారి ఉత్సవాలు ప్రారంభం

బొల్లాపల్లి: మండలంలోని రెడ్డిపాలెంలో పునీత ఫ్రాన్సీస్ శౌరి వారి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు విచారణ గురువులు రెవ ఫాదర్ తంబిరాజు, మనోజ్‌కుమార్ గురువారం తెలిపారు. మూడు రోజుల పాట ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు...

మహోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచి కె.ప్రభాకర్ తెలిపారు. ప్రవేశ రుసుం రూ.100 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. టీమ్‌లకు ఉచిత సౌకర్యం ఉంటుందని చెప్పారు. వివరాలకు 9492082098, 8179041557 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట: విద్యుత్ కొత్తలైన్ల ఏర్పాటులో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని చెప్పారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్, పాత సంతరోడ్డు, ఎన్‌టీఆర్ కాలనీ, రాజీవ్‌గాంధీకాలనీ,చవిటిపాలెం, వేలూరు రోడ్డు తదితర ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



శావల్యాపురం: మంచి ఫలితాల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలని ఎంఈఓ ఎం.సాంబశివ రావు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పాఠశాలల సముదాయ సమావేశం పాఠశాల చైర్మన్, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ సమ్మెటీవ్-1 పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని కోరారు. అలాగే ఆంగ్ల బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, గుణాత్మక విద్యనందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ పి.లలితాకుమారి, రిసోర్స్ పర్సన్స్ డి.రవికుమార్, రాజా రమేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై దౌర్జన్యానికి పాల్పడిన జీవీ క్షమాపణ చెప్పాలి



షేక్ బాజీ

నాదెండ్ల: ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన తహసీల్దార్‌పై మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు దుర్భాషలాడి, దౌర్జన్యానికి పాల్పడటం హేయమని, తక్షణమే ఆంజనేయులు బాధిత తహసీల్దార్‌కు క్షమాపణలు చెప్పాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ డిమాండ్ చేశారు. నాదెండ్ల మండలం తూబాడులో ఆయన విలేకరులతో మాట్లాడారు. శావల్యాపురం తహసీల్దార్ షేక్ జాన్‌సైదులుపై ఆంజనేయులు ఓట్ల నమోదు విషయంలో రాద్ధాంతానికి చేయటమేకాక దుర్భాషలాడారని మండిపడ్డారు. ఓటరు జాబితాలో పొరపాట్లు ఉన్నట్లయితే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలే తప్ప వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ముస్లిం మైనార్టీకి చెందిన వ్యక్తి కావటంతోనే జీవీ ఆంజనేయులు లెక్కలేనితనంగా వ్యవహరించారని మండిపడ్డారు. ముస్లిం సమాజానికి జీవీ ఆంజనేయులు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని, మైనార్టీ అధికారులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆందోళన



నరసరావుపేట: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. సమానపనికి సమాన వేతనం కల్పించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని, కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. తొలుత కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రదర్శనగా ఆర్డీఓ కార్యాలయం వరకు వచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శిలార్ మసూద్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లయ్య, యోహాను, జోనల్ కార్యదర్శి సాల్మన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి



చిలకలూరిపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ బ్రోచర్లు చూపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చిలకలూరిపేట: ప్రజల జీవితాల్లో నవరత్నాల వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. పట్టణంలోని సంజీవనగర్, ఆది ఆంధ్రాకాలనీ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో పేదల జీవితాలు ఎంతో మెరుగుపడ్డాయని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుల, మత, వర్గం, పార్టీ అనే వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప పరిపాలన కొనసాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారని వెల్లడించారు. సంజీవనగర్, ఆది ఆంధ్రాకాలనీ సచివాలయ పరిధిలో రూ.16.23 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్ -1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ -2 విడదల కమలేంద్ర, జేసీఎస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, నాయకులు కొచ్చెర్ల కిషోర్, బండారు దాసు, బండారు జయకుమార్ పాల్గొన్నారు.

గణపవరం 1వ సచివాలయంలో..

నాదెండ్ల: నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని ప్రజలు మరోమారు సీఎంగా గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ కోరారు. గణపవరం 1వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చారన్నారు. రెండేళ్ల క్రితం ప్రభుత్వం గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాలను మున్సిపాలిటీలో చేసిందని, అయితే కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించటంతో స్టే ఉందని, దీంతో గ్రామంలో అభివృద్ధి కొంత నెమ్మదించిందన్నారు. త్వరలో ఈ సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చొరవతో అధిగమిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజంద్రప్రసాద్, తోట బ్రమ్మస్వాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తలహాకాన్, విడదల కమలేంద్ర, సచివాలయ కన్వీనర్లు వెంకటేస్, విశ్వేశ్వరరావు, పెనుమల బీమయ్య, చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్ విడదల రవీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శిశేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం జగనన్నదే

వినుకొండ(నూజెండ్ల): స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు వినుకొండ రూరల్ మండలం తిమ్మాయపాలెం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను తెలియజేసే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రజలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే రాబోయే రోజుల్లో మరలా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ దండు చెన్నయ్య, జెడ్పీటీసీ సభ్యులు విజయలక్ష్మి రాజా, సొసైటీ చైర్మన్ అనుమోలు నాసరరెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.రామతులసిరెడ్డి, నాయకులు రొడ్డా పుల్లారెడ్డి, నక్కా వెంకటేశ్వరరెడ్డి, ఒంటేరు ఆంజనేయులు పాల్గొన్నారు.

వనికుంటలో..

ఈపూరు: మండలంలోని వనికుంట గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల వివరాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కోపెల దేవరాజ్, జెడ్పీటీసీ సభ్యుడు చౌడయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు బుచ్చయ్య, జానయ్య, యుగంధర్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, చిన్నసైదులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పాలన



తుర్లపాడు సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు

యడ్లపాడు: గ్రామీణ స్థాయిలోకి పరిపాలన తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్ చెప్పారు. మండలంలోని తుర్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్యక్షతన తొలుత ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ముక్తా వాసు, సర్పంచి రావూరి వేణుగోపాలరావు మాట్లాడారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చొరవతో గ్రామ సచివాలయం పరిధిలోని సందెపూడి, గణేశునివారిపాలెం, తుర్లపాడు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.24.90 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు చుండి రమేష్, వడ్లానా అంకమ్మరావు, బొప్పూడి కృష్ణమూర్తి, మేడిద మోహన్‌రావు, వి. చంద్రం, గణేశుని చినవాగయ్య, పెదనాగయ్య, షేక్ మస్తాన్, ముప్పనేని రామారావు, కాంద్రు నాగేశ్వరరావు, కాకుమాను శంకరరావు, వల్లూరి కోటయ్య, ప్రత్తిపాటి పున్నయ్య, అన్నవరపు హరిబాబు, పంగులూరి సాంబశివరావు, రావూరి నాగమల్లేశ్వరరావు, పందుల బుల్లెబ్బాయి, చాగంటి శ్రీధర్ పాల్గొన్నారు.



వనికుంటలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకోవాలి

నరసరావుపేట: సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎంను చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లోని కంభంపాలెం 14వ వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రూ.11కోట్ల సంక్షేమం, రూ.50లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించినట్లు చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆ వార్డు ఇన్‌చార్జిలు బండి వెంకటేశ్వరరెడ్డి, పాతర్ల చిన్ని ఆవిష్కరించారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొని రావాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుకూరు సచివాలయంలో..

బొల్లాపల్లి: సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు సేవలు అతిచేరువయ్యాయని వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు అన్నారు. మండలంలోని పలుకూరు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు బత్తి గురవయ్య, మట్టి రాజయ్య, ఎస్‌కే మౌలాలి, ఎస్.మన్నెయ్య సచివాలయ పరిధిలో లబ్ధి పొందిన సంక్షేమ పథకాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సచివాలయ పరిధిలో ప్రభుత్వం నుంచి రూ.12.47 కోట్ల మేర సంక్షేమాభివృద్ధి జరిగిందని, పలు సంక్షేమ పథకాల్లో 782మంది లబ్ధి పొందారని తెలిపారు. మరోమారు రాష్ట్రానికి సీఎంగా జగన్ అవసరమని ప్రజలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు జి.శ్రీహరి, శ్యామల, సచివాలయ సిబ్బంది, కె.లక్ష్మీనారాయణ, ఎ.లింగరాజు, కొండానాయక్, నాగేశ్వరరావు, అర్జున్‌రావు, పేరయ్య, రమేష్, కృష్ణ, కృష్ణానాయక్, గాలెయ్య పాల్గొన్నారు.

కొత్తలూరులో..

శావల్యాపురం: మండలంలోని కొత్తలూరు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ పి.సీతారామయ్య మాట్లాడుతూ అర్హత కలిగిన పేదలందరికి సంక్షేమ పథకాల లబ్ధి అందినట్లు చెప్పారు. అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ పోట్ల హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దావులూరి అచ్చయ్య పాల్గొన్నారు.



నరసరావుపేటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు, సచివాలయ ఉద్యోగులు



పలుకూరు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



కొత్తలూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గణపవరం 1వ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బుక్‌లెట్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

వివక్షకు తావులేకుండా అభివృద్ధి పనులు



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట: వివక్షకు తావు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో గురువారం నిర్వహించారు. సమావేశానికి చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశంలో టీడీపీకి చెందిన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో టీడీపీ వార్డుల విషయంలో వివక్ష చూపుతున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన చైర్మన్ అజెండాలోని 11వ అంశంగా ఎనిమిదో వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశం పొందుపరిచామని వివరించారు. దీంతో కొత్త కుమారి తిరిగి మాట్లాడుతూ వార్డు పరిధిలోని యాదవులబజారులో రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈఈ జ్యోతి మాట్లాడుతూ ఆ రోడ్డుకు కూడా టెండర్లు పిలిచామని కాంట్రాక్టర్ ముందుకు రాలేదని తెలిపారు. దీంతో చైర్మన్ రఫాని వివక్ష ఎక్కడుందని సభ్యురాలిని ప్రశ్నించారు. టీడీపీ నాలుగో వార్డు కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, దీని వలన తీవ్రంగా డెంగీ జ్వరాలు ప్రబలుతున్నాయని ఆరోపించారు. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ సమాధానం చెబుతూ పారిశుద్ధ్య సమస్యలపై 24గంటల్లో ఎప్పుడు ఫిర్యాదు చేసినా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. డెంగీ జ్వరాలు ఉన్నట్లు ఎక్కడా తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. ఇదే సమయంలో చైర్మన్ రఫాని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఫోన్ చేసి డెంగీ జ్వరాలు ఉన్నాయా అని వైద్యులను ప్రశ్నించారు. డెంగీ జ్వరాలు ఏమీ లేవని వైద్యులు చెప్పినా సమాధానాన్ని స్పీకర్ ఆన్‌చేసి చైర్మన్ రఫాని సభా ముఖంగా వినిపించారు. ప్రతిపక్షంలో ఉన్నామని ఏదో ఒక విమర్శ చేయాలన్న ఉద్దేశంతో కాకుండా నిజమైన ప్రజా సమస్యలను ప్రస్తావించాలని హితవు పలికారు. అజెండాలోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు తెలిపి సమావేశాన్ని చైర్మన్ ముగించారు.

పలుకూరు సర్పంచి బాధ్యతల స్వీకరణ



సర్పంచిగా ప్రమాణస్వీకారం చేస్తున్న బంకా పిచ్చమ్మ ఎల్లయ్య

బొల్లాపల్లి: మండలంలోని పలుకూరు గ్రామపంచాయతీ సర్పంచిగా బంకా పిచ్చమ్మ ఎల్లయ్య గురువారం ప్రమాణస్వీకారం చేశారు. గత సర్పంచ్ యలగాల ఎల్లమ్మ బాపయ్య సెలవుపై వెళ్లడంతో ఉపసర్పంచి పిచ్చమ్మ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించినట్లు ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ జి.శ్రీహరి తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తి గురవయ్య, కోఆప్షన్ మెంబరు ఎస్‌కే మౌలాలి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మట్టి రాజయ్య, నాయకులు కె.లక్ష్మీనారాయణ, ఎ. లింగరాజు, గోవిందయ్య, రమేష్, అర్జున్‌రావు, గాలెయ్య, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



వినుకొండ(నూజెండ్ల): పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు స్వీప్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఓటుపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ నుంచి వినుకొండ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఎన్నికల అధికారి శ్రీరాములు, ఆర్డీఓ శేషిరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరచడం, భాగస్వామ్యం చేయడం కోసం ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఓటు హక్కు ద్వారా నిబద్ధతతో పని చేసే నాయకుడిని ఎన్నుకోవచ్చునన్నారు. ఓట్ల చేర్పులు, మార్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పి.వెంకయ్య, ఎలక్షన్ డెప్యూటీ తహసీల్దార్ పి.తులసీరామ్ పాల్గొన్నారు.

పూసా- హైడ్రోజెల్‌పై క్షేత్ర ప్రదర్శన



కేఎం అగ్రహారంలో అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

నరసరావుపేట రూరల్: పూసా- హైడ్రోజెల్ కణాలు భూమిలోని తేమను గ్రహించి, నిల్వ ఉంచుకొని బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు తేమను బట్టి కణాల ద్వారా మొక్క వేరు వ్యవస్థకు అందించటం జరుగుతుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రమేష్ చెప్పారు. మండలంలోని కేతముక్కల అగ్రహారంలోని బోడేపూడి పుల్లారావు శనగపంట పొలంలో ఆత్మ, ఏరువాక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పూసా-హైడ్రోజెల్‌పై గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఎంపిక చేయబడిన మూడు ప్రాంతాల్లో ఈ ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ ఈ విధానం ద్వారా పంటలు బెట్ట నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఒక కిలో పూసా-హైడ్రోజెల్‌ను 50 కిలోల డీఏపీతో కలిపి చేను మొత్తం సమంగా పడే విధంగా ట్రాక్టరు గొర్రు ద్వారా నేలలో కలియబెట్టాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ ఎం.శివకుమారి, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి నరేంద్ర, గుంటూరు జిల్లా వనరులకేంద్రం వ్యవసాయాధికారి రాజవంశీ, రైతులు బోడేపూడి పుల్లారావు, బోడేపూడి వాసు పాల్గొన్నారు.

నేడు పెన్షన్ల పంపిణీ

నాదెండ్ల: మండలంలోని పదహారు సచివాలయాల పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక- సామాజిక భద్రతా పెన్షన్లు శుక్రవారం ఉదయం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ చెప్పారు. సచివాలయాల పరిధిలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు 9661 మందికి 5వ తేదీ వరకూ వలంటీర్ల సాయంతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

బైపాస్ పనుల వద్ద కార్మికుడి మృతి

యడ్లపాడు: బైపాస్ నిర్మాణ పనులు చేస్తూ వలస కార్మికుడు మృతి చెందిన ఘటన యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద చోటుచేసుకుంది. వివరాలు.. తిమ్మాపురం నక్కవాగు వద్ద నుంచి చిలకలూరిపేట మండలంలోని రామచంద్రపురం సమీపం వరకు బైపాస్ రహదారి పనులు కొంతకాలంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా తిమ్మాపురం వద్ద కొద్దికాలంగా హైలెవల్ వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఆయా పనులకు జార్ఖండ్‌కు చెందిన 30 మంది వలస కార్మికులు పనులు నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం వంతెన వద్ద సెంట్రింగ్ పనులు చేస్తుండగా, సెంట్రింగ్‌కు అమర్చే ఇనుప ప్లేట్ జారీ సరిగ్గా కింద ఉన్న కార్మికుడిపై పడింది. దీంతో జార్ఖండ్‌లోని లతహర్ జిల్లా కేర్ గ్రామానికి చెందిన సంజయ్‌బుయా(28) తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం. స్థానికుల నుంచి వివరాలు అందుకున్న యడ్లపాడు ఏఎస్ఐ ప్రభుదాసు ఘటనా స్థలాన్ని సందర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పల్నాటి ఉత్సవాల ఏర్పాట్ల పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

కారెంపూడి: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పల్నాటి వీరారాధన ఉత్సవాల ఏర్పాట్ల పనులను కారెంపూడి గ్రామ పంచాయతీ పాలక వర్గం గురువారం సాయంత్రం ప్రారంభించింది. గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలా భాయితేజానాయక్, పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ, జెడ్పీటీసీ షేక్ షఫీ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పాతూరి రామిరెడ్డి, కరాలపాటి సుబ్బారావు తదితరులు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. నాగులేరు పరిసరాలలో పిచ్చి చెట్లు తొలగించే పనులు జరిగాయి. అదే విధంగా వీరుల గుడి ఆవరణలో ఉన్న చెట్లను తొలగించి ఉత్సవాలు జరిగే స్థలాన్ని శుభ్రం చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు కూడా నాగులేరు వాగు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెత్త ఇతర వ్యర్థాలను వాగులో వేయవద్దని కోరారు. వాగు కాలుష్యానికి కారణమయ్యే వారిపై తగిన నిఘా ఉంచుతామన్నారు. గంగధారి మడుగుకు వెళ్లే దారి దాని పరిసరాలను పాడు చేయవద్దని కోరారు.